రాంబోజిగూడెం వాగు వద్ద ఇసుక తరలింపును అడ్డుకుంటున్న రైతులు, అధికారులతో వాగ్వాదానికి దిగుతున్న రైతులు

ఇసుక తరలింపుపై రైతుల నిరసన

- రాంబోజిగూడెం వాగు వద్ద ఆందోళన
- రెవెన్యూ, పోలీసు అధికారులతో వాగ్వాదం

దేవరుప్పుల, జూన్ 8 : దేవాదుల రిజర్వాయర్ల నిర్మాణం కోసం మండలంలోని గొల్లప ల్లి, రాంబోజిగూడెం వాగుల నుంచి ఇసుక తరలిస్తుండడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. శనివారం స్థానిక రైతులు ఆందోళన నిర్వహించి అధికారులతో వాగ్వాదానికి దిగారు. వివరాల్లోకి వెళ్తే.. గొల్లపల్లి, రాంబోజిగూడెం చెక్‌డ్యాముల నుంచి పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ల పనులకు ఇ సుక తరలించేందుకు కలెక్టర్ అనుమతు లు ఇవ్వడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. దేవ రుప్పుల మండలంలోని అత్యధిక గ్రామాలు వాగు పరివాహక ప్రాంతంలో ఉ న్నాయి. ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు అ డుగంటి బోర్ల నుంచి నీరు కూడా రాదని, దీం తో పంటలు పండించలేని పరి స్థితి నెలకొంటుందని రైతులు ఆవేదన చెందుతు న్నా రు. ఈ నేపథ్యంలో రాంబోజిగూడెం చెక్‌డ్యా ము నుంచి ప్రొక్లెయిన్ ద్వారా ఇసుకను ట్రాక్టర్లలో నింపుతూ రెండు రోజులుగా తరలిస్తున్నారు. దీంతో శనివారం చినమడూరు, రాంబోజిగూడెం గ్రామాలకు చెందిన రైతు కుటుంబా లు ఇసుక తర లింపును అడ్డుకున్నాయి. ఈ విషయం అధికారు లకు తెలియడంతో పోలీసులు, రెవెన్యూ. నీటిపా రుదలశాఖ అధికారు లు రంగ ప్రవేశం చేసి ఇసుక తరలింపునకు కలెక్టర్ అనుమతి ఉందని, అడ్డు కుంటే కే సు లు పెడతామని హెచ్చరించారు. దీంతో డి ప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎస్సై చెన్నకేశవులు, ఐబీ ఏఈ విద్యాసాగర్‌తో రైతులు వాగ్వాదానికి దిగారు. ఇసుక తరలింపు విష యంలో రైతులు జిల్లా కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేయండని అధికారులు సూచించారు. దీనిపై స్పందించిన రైతులు ఇసుకను తరలిస్తే ఇక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతా మని స్పష్టం చేశారు. గొల్లపల్లి, రాంబోజిగూడెం చెక్‌డ్యాముల నుంచి 10 వేల క్యూ బిక్ మీటర్ల ఇసుక తరలింపునకు కలెక్టర్ అనుమతులిచ్చారని, అదే జరిగితే వాగులో ఇసుక మిగలదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీ నిపై పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి జోక్యం చేసుకుని ఇసుక తరలింపు అనుమతులు రద్దు చేయించాలని వారు డిమాండ్ చేశారు.

పంట ఎట్ల పండాలె సారూ..

ఇసుక తీస్తే పంట ఎట్ల పండాలె సారూ. నాకు వాగెంబడే రెండెకాల భూమి ఉంది. వాగు మీదనే ఆధారం. ఇన్నాళ్లూ వాగునీటి మీద బతుకుతున్నం. ఇసుక పోతె నీళ్లు ఉండవ్. ఈ జ్ఞానం అధికారులకు లేదా. రైతుల దిక్కు మాట్లాడరా. కాంట్రాక్టర్ల దిక్కే మాట్లాడుతరా. దండం పెడతం.. ఇసుక తీసుడు ఆపాలె. అధికారులు రెండు న్నర ఫీట్లే తీస్తం అంటుండ్రు. అధికారులు అన్న ప్రకారమే రెండున్నర ఫీట్లు తీయంగనే మట్టి తేలింది. ఇంత అన్యాయం ఉంటదా. ఎక్కడికైనా పోతం, ఎంతకైనా తెగిస్తం. ఇసుక పోనియ్యం. తరతరాలుగా ఇసుక మీదనే బతుకు తున్నం. కలెక్టర్ వాస్తవాలు తెలుసుకోవాలె. రైతులను ఆగం చేయొద్దు.

- గజ్జెల అలివేలు, మహిళా రైతు, చినమడూరు

కలెక్టర్ దగ్గరికే పోతం..

ఇసుక అనుమతి జిల్లా కలెక్టర్ ఇచ్చిండని అధికారులు అంటుండ్రు. అదే కలెక్టర్ దగ్గరకు ఎల్లి వాస్తవాలు చెప్పుతం. ఇసుక ఆపాలె, లేకపోతే వ్యవసాయం ఆగమై నీళ్లే కరువు వస్తది. బోర్లు ఎండిపోతయ్. వలసలే గతి. చెక్‌డ్యాం వచ్చిందని సంతోషపడితే మరో రకం చేస్తున్నరు. ఇసుక ఉంటనే నీళ్లు నిలుస్తయ్. ఈ వాస్తవం అధికారులకు తెలువదా. ఇంత అన్యాయం ఉంటదా. నాకున్న ఎకరన్నరలో రెండు పంటలు పండుతయ్. ఇసుక తీస్తే ఎండుతయ్. ఎమ్మెల్యే జోక్యం తీసుకుని ఆపాలె. లేకపోతే రైతుల నుంచి తిరుగుబాటు వస్తది.

- మేడ స్వరూప, రైతు, చినమడూరు

జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రం వద్ద పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

నేడు గ్రూపు-1 పరీక్ష

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- జిల్లాలో 14 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య 3697

జనగామ చౌరస్తా, జూన్ 8 : తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్ష జరుగనుంది. ఈ నేప థ్యంలో పరీక్ష నిర్వహణ కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 14పరీక్ష కేంద్రాలకుగాను జిల్లా కేంద్రం లో 11 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. యశ్వంతా పూర్ క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో మూడు ఉన్నా యి. గ్రూపు-1 పరీక్షకు జిల్లాలో మొత్తం 3,697 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. సజావుగా పరీక్ష జరగడా నికి అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌ను నోడల్ అధికారిగా టీఎస్‌పీఎస్సీ నియమించింది. అదేవిధంగా జిల్లా రీజినల్ కోఆర్డినేటర్‌గా ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్యతో పాటు 14 మంది చీఫ్ సూపరింటెం డెంట్లు, 14 మంది అబ్జర్వర్లు, 14 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, నలుగురు రూట్ ఆఫీసర్లు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 190 మంది ఇన్విజిలేటర్లు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లకు విధులు కేటాయించారు.

సెయింట్ పాల్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో బ్లాక్-ఏ, బీ సెంటర్లు, నెహ్రూపార్కు ఏరియా సెయింట్ పాల్స్ హైస్కూల్, ఏబీవీ జూనియర్ కళాశాల, జ్యోతిన గర్ కాలనీ సెయింట్ మేరీస్ హైస్కూల్, బాలాజీ నగర్ ఏకశిల డిగ్రీ కళాశాల, రైల్వే స్టేషన్ ఏరియా ప్రభుత్వ జూనియర్ కళాశాల (గర్ల్స్), శ్రీ రాజ రాజేశ్వరీ డిగ్రీ కళా శాల, శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల, ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల (కోఎడ్యుకేషన్), ఏకశిల కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ బ్లాక్ ఏ, బీ, సీ సెంటర్లలో పరీక్ష జరుగనుంది. ఒక్కో పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిం టెండెంట్, అబ్జర్వర్‌ను నియమించారు.

పకడ్బందీగా 144 సెక్షన్

గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్ష సజావుగా నిర్వహించేం దుకు పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు. వెలుపల పకడ్బందీగా వెస్ట్‌జోన్ డీసీపీ పీ సీతారాం నేతృత్వంలో పోలీసు బందోబస్తుతో 144 సెక్ష న్‌ను అమలు చేయనున్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్య ర్థులకు అవసరమైన తాగునీరు, టాయిలెట్స్, ఇతర వస తులు కల్పించారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థు లను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. 9.30 గంటల నుంచి అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకుంటా రని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. పరీక్ష ప్రారంభ సమయానికి అరగంట ముందే (10 గంట లకు) పరీక్ష కేంద్రం గేట్లు మూసివేస్తారని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరిం చాలని, ఆభరణాలు ధరించొద్దన్నారు. అభ్యర్థుల చేతు లకు మెహందీ, టాటూలు లేకుండా చూసుకోవాలని సూచించారు. పరీక్ష హాల్లోకి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావడం నిషేధించినట్లు తెలిపారు. టీజీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు గ్రూపు 1 ప్రిలి మినరీ పరీక్ష హాల్ టికెట్‌ను ఏ-4 సైజ్‌లో కలర్ ప్రింట్ అవుట్ డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. హాల్ టికెట్‌పై అభ్యర్థి ఫొటో సరిగా లేకుంటే, గెజిటెడ్ అధికారి లేదా అభ్యర్థి చివరగా చదువుకున్న విద్యా సంస్థ ప్రిన్సిపాల్‌తో మూడు లేటెస్ట్ కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలపై సంతకం తీసుకుని పరీక్ష హాల్లో ఇన్విజిలేటర్‌కు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, అదనపు కలెక్టర్

జిల్లా కేంద్రంలో గ్రూపు -1 ప్రిలిమినరీ పరీక్ష జరిగే ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాల ఏ, బీ సెంటర్లతో పాటు సెయింట్ పాల్స్ హైస్కూల్, యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, పరీక్ష నోడల్ అధికారి (అదనపు కలెక్టర్) పింకేశ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతంగా అభ్యర్థులు పరీక్ష రాయడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా, పటిష్టమైన పోలీసు బందోబస్తుతో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మజ్జిగ అందిస్తున్న వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు

'సామాజిక సేవతోనే సంతృప్తి'

బచ్చన్నపేట, జూన్ 8 : సమాజంలో ఎంతో మందికి కోట్ల సంపాదన ఉన్నా పది మందికి సేవ చేస్తేనే వారి జన్మ ధన్య మవుతుందని వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు ఆముదాల భూపాల్‌రెడ్డి, నూకల నర్సిరెడ్డి, బచ్చన్నపేట, నారాయణపూర్ మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మాస పేట రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీ పంలో వాస్విక్ ఫౌండేషన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో స్థానికు లకు మజ్జిగ, జ్యూస్ ఉచితంగా అందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సమాజంలో ఎంతో మంది కోట్లు సంపాదిస్తారు, కానీ పది మందికి సేవ చేయాలన్న ఆశయం, లక్ష్యం కొందరికే ఉంటుందన్నారు. ఇందులో వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నరేశ్‌కుమార్, వైస్‌చై ర్మన్ భాస్కర్‌రెడ్డి అందిస్తున్న సేవలు ఎన లేనివన్నారు. అనంతరం ప్రజలకు ఉచి తంగా మజ్జిగ అందజేయడంతోపాటు, దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆ ర్ఎస్, బీజేపీ నాయకులు దిడ్డిగ రమేశ్, జిల్లా సందీప్, రమేశ్, షబ్బీర్, సద్ది సోమి రెడ్డి, సిద్ధులు, కర్రె నరేశ్, గణేశ్, సుబ్బురు కిషన్, ఆంజనేయులు, జలందర్, రమేశ్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మల్లన్నను కలిసిన నాయకులు

బచ్చన్నపేట, జూన్ 8 : పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్నను శని వారం మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షుడు తుప్పతి శ్రీనివాస్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో మల్లన్నను కలిసి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. శ్రీని వాస్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు మల్లన్నను పట్టభద్రులు ఆదరించి శాసనమం డలికి పంపించడం అభినందనీయమన్నారు. ములుగు జిల్లా ఇన్‌చార్జి కిషన్ ఉన్నారు.

వైభవంగా వెంకన్న వార కల్యాణం

చిల్పూరు, జూన్ 8 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి వారి వార కల్యాణం శనివారం ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తు లను అలంకరించి వేదమంత్రాలతో పూజలు చేశారు. అనంతరం స్వామి వారి కల్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు, వరంగల్ పోలీస్ కమి షన్ అంబర్‌కిశోర్ ఝా దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. హైదరాబాద్ లోని బాలానగర్‌కు చెందిన ముప్పిడి వెంకట్‌రెడ్డి-సుచరిత దంపతులు స్వామి వారికి వెండి యజ్ఞోపవీతంను బహుకరించారు. శివునిపల్లికి చెందిన వేముగంటి శ్రీనివాస్-సంగీత దంప తులు అన్నదానం చేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, ప్రధాన అర్చ కులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రం గాచార్యులు, కృష్ణమాచార్యులు, సీనియర్ అసి స్టెంట్ ఆడెపు రమేశ్, అసిస్టెంట్ వీరన్న, సిబ్బంది కృష్ణ, మల్లికార్జున్, గాదె రాజశేఖర్, మహేశ్, విశాల్, అజయ్, భక్తులు పాల్గొన్నారు.

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పూజలు చేస్తున్న వరంగల్ సీపీ అంబర్‌కిశోర్‌ఝా

సోమేశ్వరాలయంలో ఆరుద్రోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

క్షీరగిరి క్షేత్రంలో ఆరుద్రోత్సవం

108 లీటర్ల ఆవుపాలతో ఏకాదశ రుద్రాభిషేకం

పాలకుర్తి, జూన్ 8: ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని శని వారం రాత్రి మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి క్షీరగిరి క్షేత్రంలో ఆరుద్రోత్సవం నిర్వహించారు. వేళతాళాలు, అర్చ కుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవంగా పూజలు చేశారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు పూజలు కొనసాగాయి. ఏకాదశ రుద్రాభిషేకం, ఆవు పాలు 108 లీటర్లతో అభిషేకం చేశారు. గర్భాల యంలో దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనంతో తీర్థప్రసా దాలు అందజేశారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో భజన బృందాలు వేడుకలు నిర్వహించాయి. ఆలయ ప్రధాన అర్చ కులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు దేవగిరి రమేశ్‌శర్మ, దేవగిరి అనిల్ శర్మ, మత్తగజం నాగరాజు, సునీల్‌శర్మ పాల్గొన్నారు.

హమాలీ కార్మికుడి ఆత్మహత్య

జనగామ చౌరస్తా, జూన్ 8 : జనగామ పట్టణం రాజీవ్ నగర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సమీపంలో హమాలీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌లోని నలంద జిల్లా పంచౌరాకు చెందిన ప్రమోషన్‌కుమార్ (23) కొంత కాలంగా రాజీవ్‌నగర్‌లో కిరాయికి ఉంటూ ఓ రైస్ మిల్లులో హమాలీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కుటుంబ సమస్యలతో బాధపడుతున్న ప్రమోషన్ కుమార్ శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని సీఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. ఈ ఘటనపై ఎస్సై సృజన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రఘుపతిరెడ్డి పేర్కొన్నారు.



బచ్చన్నపేటలో మాట్లాడుతున్న కిశోర్

'ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలి'

బచ్చన్నపేట, జూన్ 8 : వచ్చే నెల 7న వరంగల్‌లో నిర్వహించ నున్న మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30ఏళ్ల వార్షికోత్సవాలను విజయవంతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ, మాదిగ ఉపకులాల విద్యార్థులు, నిరుద్యో గులు, మహిళలు పెద్దఎత్తున సభకు తరలి రావాలన్నారు. కార్యక్ర మంలో నాయకులు నర్సింగరావు, గిద్దెల రమేశ్, పాకాల కుమార స్వామి, అనిల్, శ్రీకాంత్, రవి, సందీప్, శ్రీను పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం

జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీ రవీంద్రశర్మ

జనగామ చౌరస్తా, జూన్ 8 : కక్షిదారు లకు రాజీయే రాజమార్గం అని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ జిల్లా చైర్మన్ డీ రవీం ద్రశర్మ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా రవీంద్రశర్మ మాట్లాడుతూ కేసుల్లో రాజీపడడం ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్లేనని సూచించారు. దీనివల్ల ఇరువురికి సమయం, డబ్బు ఆదా కావ డంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలి పారు. అనంతరం కోర్టు హాల్లో ఐదు బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ఈ ఐదు బెంచ్‌లలో మొత్తం 5,147 కేసులను పరిష్కరించారు.

మొదటి బెంచ్‌లో జడ్జి రవీంద్రశర్మ, బెంచ్ మెంబర్ కే చంద్రశేఖర్ అడ్వకేట్, రెండో బెంచ్‌లో సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్, మెంబర్ సీహెచ్ కిరణ్ కుమార్, మూడో బెంచ్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఈ సుచరిత, మెంబర్ జీ రేఖ, నాలుగో బెంచ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే సందీప, మెంబర్ జీ కవిత, ఐదో బెంచ్ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ డీ వెంకట్రామ్‌నర్సయ్య ఆధ్వర్యంలో సివిల్ కేసులు 65, క్రిమినల్ 1200, ప్రీ లిటిగేషన్ 3882 కలిపి మొత్తంగా 5147 కేసులు పరి ష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్ర రుషి పాల్గొన్నారు.

కక్షిదారుడికి అవార్డు కాపీ అందిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డీ రవీంద్రశర్మ

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★Wanted Experience (M&F) Local & Kerala Teachers for Primary Hindi, English higher section Hindi Good Salary for fluent English, ELOHIM SCHOOL, Kommala, Wgl. 9390112329, 7702026999.
NTW-318919

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫ్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

HEALTH CARE
★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును.
సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11679

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
JANGAON - 9182777565

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

'బడిబాట'లో ఉపాధ్యాయులు

నర్మెట, జూన్ 8 : ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్య మైన విద్య అందుతుందని మండల విద్యా శాఖ నోడల్ అధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో బడి బాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థు లకు ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం, ఉదయం బ్రేక్ ఫాస్ట్, నోట్ బుక్సు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్య మైన విద్య లభిస్తుందని, విద్యార్థుల తల్లిదం డ్రులు అలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పల్లగుట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేఎన్‌రెడ్డి కోరారు. మండలంలోని పల్లగుట్ట, కృష్ణాజిగూడెం, ఫతే పూర్, గార్లగండ్లతండాలో శనివారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కేఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయు లుంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతోపాటు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం ఇస్తారని వివరించారు.



నర్మెట : బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

పల్లగుట్టలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

బక్రీద్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఏసీపీ అంకిత్ కుమార్

జనగామ చౌరస్తా, జూన్ 8 : జనగామ పట్టణ కేంద్రం లో ఈ నెల 17న నిర్వహించే బక్రీద్ పర్వదినం వేడుక లను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ అంకిత్‌కుమార్ అన్నారు. శనివారం అర్బన్ పీఎస్‌లో స్థానిక ముస్లిం మత పెద్దలతో ఆయన సమావేశం నిర్వ హించారు. ప్రతిఒక్కరూ మత సామరస్యాన్ని పాటించి ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా వేడుకలు జరుపుకో వాలని సూచించారు. అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డి, ఎస్సై సృజన్, మున్సిపల్ కౌన్సిలర్ సమద్, కోఆప్షన్ మెంబర్ మసిఉర్, అన్వర్, జమాల్ షరీఫ్ పాల్గొన్నారు.

బొడ్రాయికి ఘనంగా పూజలు

చిల్పూరు, జూన్ 8 : మండలంలోని లింగంప ల్లిలో బొడ్రాయికి శనివా రం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్ఠాపన వార్షికోత్సవాన్ని పుర్కరిం చుకుని కమిటీ ప్రతిని ధులు సంపత్‌రెడ్డి, రవీం దర్, రాజన్న, కుమార్ ఆధ్వర్యంలో అభిషేకించారు. అనంతరం గ్రామానికి చెందిన మహిళలంతా గ్రామ దేవతకు జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించారు.

బొడ్రాయికి పూజలు చేస్తున్న నాయకులు

మృగశిర కార్తె సందర్భంగా జనగామ పట్టణంలో చేపలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

జోరుగా చేపల అమ్మకాలు

'మృగశిర' రోజు భలే గిరాకీ..

జనగామ, జూన్ 8 (నమస్తే తెలంగాణ) : రోహిణి కార్తె ముగిసి శనివారం నుంచి మృగశిర కార్తె ఆరంభమైంది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చేపల అమ్మకాలు జోరుగా సాగాయి. కార్తె ప్రవేశించిన తొలి రోజు చేపలు తింటే ఆరో గ్యానికి మంచిదని.. అస్తమా, గుండె జబ్బుల నుంచి ఉపశమనం కలుగుతుందని ప్రజల నమ్మకం. ఈ మేరకు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడంతో జిల్లా కేంద్రంతోపాటు మండ లాల పరిధిలో ఒక్కరోజే సుమారు 500క్వింటాళ్ల చేపల విక్ర యాలు జరిగాయి. సాధారణంగా కిలో తెల్లచేప(బొత్స, రవ్వు) రూ.120 నుంచి రూ.150 ఉండగా మృగశిర కార్తె కావడంతో రూ.200 వరకు విక్రయించారు. కొర్రమీను, రోహు, కట్ల, రవ్వ, బొమ్మె చేపలు కొనుగోలు చేసేందుకు జనం మార్కెట్‌లో ఎగబడ్డారు.

కొనుగోళ్లతో జిల్లా కేంద్రంలో సందడిగా మారిన చేపల మార్కెట్లు